www.spotvoicenews.com
సోమవారం 23, మార్చి 2026

# స్పాట్ వాయిస్

తెలుగు దినపత్రిక
వరంగల్ | సంపుటి : 11 సంచిక: 135 | పేజీలు: 8 | వెల: రూ..3



## చిట్యాల్‌లో ఆధ్యాత్మిక సంబురం

- నీలం మధు ఆధ్వర్యంలో వైభవంగా సీతా రామచంద్రుడి ఊరేగింపు..
- కేరళ మేళం, కథాకళి, శివ నృత్యాలు, ఆంజనేయుడి వేషధారణతో ఆకట్టుకున్న ఊరేగింపు
- మహిళలతో కలిసి కోలాటం ఆడిన నీలం దంపతులు..

7



# చికెన్ @340

## ఆల్ టైమ్ రికార్డ్

### భారీగా పెరిగిన చికెన్ ధరలు

### ఇప్పటి వరకు ఇంత ధర చూడలేదంటున్న ప్రజలు

### కోళ్ల సరఫరా లేకే రేటు పెరిగిందంటున్న వ్యాపారులు

### యుద్ధం ఎఫెక్ట్ తో పడిపోయిన గడ్డు ధర

### హోల్ సెల్ లో రూ.4.65 పైసలకు విక్రయం..

2

చికెన్ ధరలు మండిపోతున్నాయి. ఇప్పటి వరకు చూడని ధర ప్రస్తుతం ఉండడంతో సామాన్యులు బెంబెలెత్తిపోతున్నారు. కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర 340కు చేరింది. స్కిన్ తో 330 విక్రయిస్తున్నారు. వేసవి కావడంతో బ్రాయిలర్ కోళ్ల ఉత్పాదకత తగ్గిపోయిందని, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడం వల్లే చికెన్ ధర రోజురోజుకూ పెరుగుతోందని చికెన్ షాపు నిర్వాహకులు చెబుతున్నారు. ధర ఎక్కువ అవడంతో చికెన్ అమ్మకాలు తగ్గాయని చెబుతున్నారు. ఇదిలా ఉంటే కోడి గుడ్డు ధర మాత్రం భారీగా పతనమైంది. మొన్నటి వరకు రూ.8 అమ్మిన కోడిగుడ్డు ధర పతనమై రూ.4.65కు చేరింది. గల్ఫ్ దేశాల్లో యుద్ధం కారణంగా ఎగుమతులు జరగకపోవడంతో.. రేటు ఒక్కసారిగా పడిపోయింది.

- స్పాట్ వాయిస్, బ్యూరో





## వార్డుకు రూ.3లక్షలు

- ప్రతీ రోజు పన్ను వసూళ్లు చేపట్టాలి
- నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి
- మొండిబకాయిలపై ఫోకస్ చేయాలి
- కలెక్టర్/ జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- నగరంలో క్షేత్రస్థాయి పన్ను వసూళ్ల పరిశీలన

2

## ఆలస్యాన్ని సహించేది లేదు

- సరస్వతి అంత్యపుష్కరాల ఏర్పాట్లు వేగంగా సాగాలి
- ఏప్రిల్ 30వ తేదీలోపు ఆర్చ్ పనులు పూర్తి కావాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

8

## ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా..?



- సమస్యలపై నిరసన వ్యక్తం చేసే హక్కు లేదా..
- అణిచివేతలకు భయపడేది లేదు..
- ప్రజల కోసం బీజేపీ పోరాటం చేస్తూనే ఉంటంది..
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

8



## అరెస్టులకు భయపడేది లేదు..

- కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఆగం చేస్తోంది..
- వైఫల్యాలను ఎండగడితే అణిచివేతలా..?
- ప్రభుత్వంపై ఫైర్ అయిన బీజేపీ నేత రావు పద్మారెడ్డి
- నిర్బంధాలను ఛేదించి అసెంబ్లీని ముట్టడించిన బీజేపీ నాయకులు

8

# బడ్జెట్‌లో అన్ని వర్గాలకు అన్యాయం

**బీసీలను మోసం చేసిన రేవంత్ సర్కార్**

**పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్**

**స్పాట్ వాయిస్, హన్మకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను, మైనార్టీలను మోసం చేసిందని పశ్చిమ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 10 డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం మచిలీబజార్ లో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు బడ్జెట్‌లో ఏడాదికి 20 వేల కోట్లు కేటాయిస్తా అని హామీ ఇచ్చి.. .. ఈ బడ్జెట్ లో కేవలం 11 వేల కోట్లు కేటాయించి బీసీలను మోసం చేసిందని ఆరోపించారు. మూడు బడ్జెట్ లు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమానికి కేటాయించిన నిధులు కేవలం 33 వేల కోట్లు మాత్రమేనని, ఇచ్చిన హామీ ప్రకారం 60 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సిందేనన్నారు. లేకపోతే బీసీ పక్షాన బీఆర్ఎస్, బీసీ ప్రజా సంఘాలు పోరాటానికి దిగుతాయన్నారు. మైనార్టీల సంక్షేమానికి అధిక నిధుల కేటాయింపు చేయకపోవడం వారికి అన్యాయం చేయడమే అవుతుందని అన్నారు 6 గ్యారంటీల అమలుకు అరకొర నిధులే కేటాయించి తెలంగాణ సమాజాన్నే కాంగ్రెస్ వంచించిందని ఆరోపించారు. బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం ఇక్కడి పాలకుల పని తనానికి నిదర్శనం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉడుతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఖాజా, మహిళా నాయకురాలు వలస ప్రమీల, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సంపతి రఘు, సోషల్ మీడియా ఇన్చార్జ్ వంగ రాము, డివిజన్ బీసీ నాయకులు భయ్యా శోభన్, పులి రవీందర్ పులి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.







## హెచ్ఐవీని సమన్వయంతో నియంత్రించాలి

**హన్మకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య**

**స్పాట్ వాయిస్, హన్మకొండ:** హెచ్ఐవీ నియంత్రణలో వైద్య సిబ్బంది, కౌన్సిలర్స్, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని హన్మకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య సూచించారు. సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలో నిర్వహించిన హెచ్ఐవీ టెస్టులు, పాజిటివ్ లు, ఫాలో అప్ వివరాలను సమీక్షించారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ 12 వారాల లోపు హెచ్ఐవి పరీక్ష చేయించుకునేలా చూడాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు కూడా తమ దగ్గరికి వచ్చే గర్భిణీకి తప్పకుండా హెచ్ఐవి టెస్ట్ చేయించాలన్నారు. స్వచ్ఛంద సంస్థల వారీగా వివిధ విభాగాలలో అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. మైగ్రేటరీ జనాభా పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో భాగంగా చేయాల్సిన హెచ్ఐవీ,హెచ్ బి ఏ వన్ సీ పరీక్షలు కార్యక్రమాలపై చర్చించారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని,అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ టి మదన్ మోహన్ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ ఎన్.స్వప్న మాధురి, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, కమలాకర్, ఆర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు




## మద్యం 'సిండికేట్'పై గ్రామస్తుల ఆగ్రహం

**వైన్స్ ఎదుట బైఠాయించిన గ్రామస్తులు**

స్పాట్ వాయిస్, గణపురం: మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై సోమవారం గ్రామస్తులు రోడ్డెక్కారు. నిబంధనల ప్రకారం రెండు మద్యం దుకాణాలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండాల్సి ఉండగా, వ్యాపారులు సిండికేట్‌గా మారి ఒకే చోట నిర్వహిస్తుండటంపై నిరసన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంతో ఆగ్రహించిన స్థానికులు వైన్స్ దుకాణం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపైనే దుకాణాలు ఉండటంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, వినియోగదారులు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్, పోలీసు అధికారులు వ్యాపారులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# చికెన్@ 340

## ఆల్ టైమ్ రికార్డ్

- భారీగా పెరిగిన చికెన్ ధరలు
- ఇప్పటి వరకు ఇంత ధర చూడలేదంటున్న ప్రజలు
- కోళ్ల సరఫరా లేకే రేటు పెరిగిందంటున్న వ్యాపారులు
- యుద్ధం ఎఫెక్ట్ తో పడి పోయిన గడ్డు ధర
- హోల్ సెల్ లో రూ.4.65 పైసలకు విక్రయం..



**స్పాట్ వాయిస్, బ్యూరో:** చికెన్ ధరలు భారీగా పెరిగా యి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న చికెన్ ధరలు.. తాజాగా కొండెక్కి కూర్చున్నాయి. కిలో చికెన్ (స్కిన్‌లెస్) ధర రూ.340 వరకు ఉండగా, స్కిన్ 330కి విక్రయిస్తున్నారు. చికెన్ ధరలు ఒక్కసారి పెరగడంతో సామాన్యులకు కష్టంగా మారిపోయింది. యుద్ధం కారణంగా ఒక్కొక్కటిగా ధరలు పెరిగిపోతుండటంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు చికెన్ ధరలు పెరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు కోడి గుడ్డు ధర మాత్రం పడిపోతున్నాయి. గతంలో గుడ్డు ధర రూ.8 వరకు ఉండగా.. ఇప్పుడు రూ.4..60 పైసల వద్ద కొనసాగుతోంది. కోడిగుడ్ల ఎగుమతి ఆగిపోవడంతో ధరలు పడిపోయాయని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు. అయితే వాస్తవానికి కోడిగుడ్లు తమిళనాడుకు తీసుకెళ్లి అక్కడి నుంచి గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతాయి. కానీ ప్రస్తుతం యుద్ధం కారణంగా గల్ఫ్‌కు ఎగుమతులు నిలిచిపోయాయి. దీంతో గుడ్డు ధర అమాంతంగా పడిపోయింది.

### సరఫరాలేకే..

డిమాండ్‌కు సరిపడా చిన్న బ్రాయిలర్ కోళ్లు కూడా లభ్యం కావడం లేదని పౌల్ట్రీ నిర్వాహకులు చెబుతున్నారు. పిల్లల పెంపకం ఆపేయడం కూడా మరో కారణంగా తెలుస్తోంది. డిమాండ్‌కు తగ్గట్టుగా కోళ్ల సరఫరా లేకపోవడంతో రేటు అమాంతం పెరిగిపోయింది. రవాణా ఖర్చులు కూడా పెరిగాయని చెబుతున్నారు. వేసవి కాలం కావడంతో.. ఎండల తీవ్రత వల్ల కోళ్ల మరణాలు ఎక్కువగా ఉంటున్నాయని రైతులు చెబుతున్నారు. వేసవిలో ఎదుగుదల తగ్గడం, దాణా ఖర్చులతోపాటు కోడి పిల్లల ధరలు పెరగడం లాంటి కారణాలు కూడా చికెన్ ధరలు పెరగడానికి దారి తీశాయి.ఇప్పుడే చికెన్ ధర ఇలా ఉంటే.. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగితే ధరలు సైతం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ధరలు పెరగడంతో చికెన్ కొనాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. మామూలుగా కిలో కొనుగోలు చేసేవారు అర కిలోతో సరిపెట్టుకొంటున్నారు.

# వార్డుకు రూ.3లక్షలు

- ప్రతీ రోజు పన్ను వసూళ్లు చేపట్టాలి
- కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**స్పాట్ వాయిస్, హన్మకొండ:** మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహిం చి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హన్మకొండ కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని 48, 49, 50, 51 డివిజన్లలో క్షేత్ర స్థాయిలో ఆమె పర్యటించి పన్ను వ సూళ్ల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలోని ఈ–సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా సం దర్శించిన కలెక్టర్, పన్ను చెల్లింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంత మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయి, ఏ సమయాల్లో సేవలు అందిస్తున్నారు వంటి అంశాలపై ఆరా తీశారు. 51వ డివిజన్‌లో రెవె న్యూ అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పన్ను



వసూళ్ల విధానాన్ని పరిశీలించారు. 50వ డివిజన్‌లో డివిజన్లకు చెందిన బకాయిల జాబితా, ఇప్పటివరకు జరిగిన వసూళ్ల వివరాలు, ఇంకా వసూలు చేయాల్సిన బకాయి ల జాబితా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. బిల్ కలెక్టర్లు ప్రతి 20 అస్సెస్మెంట్ ల చొప్పున విభజించి వసూళ్లను చేపట్టాలని తెలిపారు. అలాగే, పీఓఎస్ యంత్రాలను వినియోగంలో ఉంచి, ప్రజలు స్థానికంగానే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని ప్రతీ గృహం నుంచి పన్నులు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. 49వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా ఒకే ఇంటికి రెండు లేదా మూడు హౌస్ నంబర్లు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని తక్షణమే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. 48వ డివిజన్‌లో సుమారు 900 గృహాల నుంచి పన్ను వసూళ్లు చేపట్టాలని సూచిస్తూ, కొన్ని డివిజన్లలో రూ. లక్షల్లో బకాయిలు ఉన్నాయని తెలిపారు. లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రతిరోజూ వార్డులో రూ.3 లక్షల వసూళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.


# కలెక్టరేట్ ను ముట్టడించిన అంగన్ వాడీలు

**స్పాట్‌వాయిస్, హన్మకొండ:** అంగన్ వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం హన్మకొండ కలెక్టరేట్‌ను ముట్టడించారు. హన్మకొండ జిల్లాలోని ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి వందలాది మంది అంగన్ వాడీలు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సుబేదారి సీఐ రంజిత్ కుమార్ అంగన్ వాడీ నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రత్యేక పోలీసు బలగాలతో ముట్టడి చేస్తున్న అంగన్ వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ను బలవంతంగా అరెస్ట్ చేసి పోలీసు వ్యాన్ ఎక్కించడంతో అంగన్వాడీలు పోలీసు వ్యాన్‌ను చుట్టముట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు.



సినిమా స్పాట్
3
వరంగల్
www.spotvoicenews.com
సోమవారం 23, మార్చి 2026

ఇటీవల హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, తన తదుపరి లైనప్‌ను ఆసక్తికరంగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, పవన్ తన 33వ చిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ దేవా కట్టాతో చేయనున్నారు. 'ప్రస్థానం', 'రిపబ్లిక్' వంటి సీరియస్, వాస్తవిక చిత్రాలను అద్భుతంగా తెరకెక్కించిన దేవా కట్టా.. పవన్ రాజకీయ ఇమేజ్, ఆశయాలకు సరిపోయేలా ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ కథను సిద్ధం చేశారని, ఇప్పటికే కథ లాక్ కూడా అయ్యిందని టాక్. మరోవైపు, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కూడా ఒక సినిమా చేయడానికి పవన్ కళ్యాణ్ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజా అప్డేట్ మేరకు, పవన్ ఈ రెండు ప్రాజెక్టులను (దేవా కట్టా, సురేందర్ రెడ్డి) ఒకేసారి సెట్స్ పైకి తీసుకెళ్లి, సమాంతరంగా చిత్రీకరణలో పాల్గొనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి రెండూ కమర్షియల్, పొలిటికల్ ఎలిమెంట్స్‌తో రూపొందనుండటంతో అభిమానులకు డబుల్ బొనాంజా ఖాయంగా కనిపిస్తోంది.



# ఒకేసారి రెండు చిత్రాలతో..



## ఓటీటీకిలోకి 'హే బలవంత్'

'కలర్ ఫోటో' ఫేమ్ సుహాస్ హీరోగా నటించిన తాజా చిత్రం 'హే బలవంత్'. గోపీ అచ్చర దర్శకత్వంలో తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో వచ్చిన ఈ కామెడీ డ్రామా థియేటర్లలో ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. అయితే, ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ ఎంట్రీకి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5లో మార్చి 31, 2026 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. తండ్రి వ్యాపారాన్ని వారసత్వంగా తీసుకోవాలనుకునే కృష్ణ అనే యువకుడి చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ వ్యాపారం వెనుక ఉన్న అసలు నిజాన్ని తెలుసుకున్న కృష్ణ దాన్ని ఎలా అడ్డుకున్నాడనేదే ప్రధానాంశం. ఇందులో శివాని నగరం హీరోయిన్‌గా నటించగా.. నరేష్, వెన్నెల కిశోర్, అజయ్ ఘోష్ కీలక పాత్రలు పోషించారు. సెన్సార్ అభ్యంతరాలతో 'హే భగవాన్' టైటిల్‌ను 'హే బలవంత్'గా మార్చారు. సుహాస్ నటన, కామెడీ, ఎమోషన్స్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని మేకర్స్ భావిస్తున్నారు.



## మే 1న థియేటర్లలోకి గాయపడ్డ సింహం

కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తరుణ్ భాస్కర్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న చిత్రం 'గాయపడ్డ సింహం'. ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 2026 మే 1న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. రామ్ చరణ్ 'పెద్ది' విడుదలైన మరుసటి రోజే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండటం విశేషం. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ మూవీ నైజాం, ఏపీ పంపిణీ బాధ్యతలు తీసుకోవడంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, POV స్టోరీస్, జీ స్టూడియోస్ సంస్థలు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మానస చౌదరి, విష్ణు ఓయ్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషిస్తుండగా, స్వీకర్ అగస్తీ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే వచ్చిన టీజర్, పోస్టర్స్ కు టాలీవుడ్‌లో అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.



## 'కర్ణ 3102 బీసీ' గా కల్కి

ప్రభాస్ హీరోగా నటించి బ్లాక్ బస్టర్ విజయం సాధించిన ప్రతిష్టాత్మక చిత్రం "కల్కి 2898 ఏడీ". ప్రస్తుతం ఈ సినిమా సీక్వెల్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వైజయంతీ మూవీస్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాలో లోకనాయకుడు కమల్ హాసన్ ప్రధాన విలన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుత షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్, దుల్కర్ సల్మాన్‌లపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. రాబోయే కొత్త షెడ్యూల్ కోసం ఒక స్పెషల్ సెట్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ సెట్‌లో ప్రభాస్ ఎంట్రీ సాంగ్‌ను షూట్ చేస్తారట. విశేషమేమిటంటే ఇందులో ప్రభాస్‌తో పాటు దుల్కర్ కూడా స్టెప్పులేయనున్నారని తెలుస్తోంది. మరోవైపు ఈ సీక్వెల్‌కు 'కర్ణ 3102 బీసీ' అనే టైటిల్ ఖరారు చేస్తున్నారని టాక్. మొదటి భాగం కర్ణుడి పాత్రతోనే ముగిసిన నేపథ్యంలో, ఈ సీక్వెల్ కథ మొత్తం కర్ణుడి చుట్టూనే సాగుతుందని, పురాణాల నిడివి ఎక్కువగా ఉండనుందని సమాచారం.

స్పాట్ వాయిస్
సోమవారం 23, మార్చి 2026

# గణపురంలో ఇంధన కష్టాలు..

- స్టాక్ లేక పెట్రోల్ బంక్ క్లోజ్
- ప్రత్యామ్నాయం చూపాలని వాహనదారుల డిమాండ్




**స్పాట్ వాయిస్, గణపురం :** పశ్చిమ ఆసియాలో రగులుతున్న యుద్ధ జ్వాలల ప్రభావం ఇప్పుడు గణపురం మండల కేంద్రంపై పడింది. అంతర్జాతీయంగా చమురు సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో స్థానిక భారత్ పెట్రోల్ బంకులో సోమవారం పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా నిండుకున్నాయి. దీంతో బంకు యాజమాన్యం ఒక్కసారిగా 'నో స్టాక్' బోర్డు పెట్టి మూసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే, అంతర్జాతీయ సమస్యలను సాకుగా చూపుతూ స్థానిక యాజమాన్యం ముందుచూపుతో వ్యవహరించకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ కోసం బంకు వద్దకు వాహనదారులు వచ్చి నిరాశతో వెనుతిరుగుతున్న దృశ్యాలు సోమవారం కనిపించాయి. ముందస్తు సమాచారం లేకుండా బంకును మూసివేయడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## దేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

**స్పాట్ వాయిస్, హన్మకొండ :** భారత దేశ నిర్మాణంలో విద్యార్థి, యువత భాగస్వాములు కావాలని ఏఐఎస్ బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్, భారతి కాలేజ్ చైర్మన్ సంజయ్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ పరిధిలోని భారతి డిగ్రీ కాలేజీలో ఏఐఎస్ బీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హకీమ్ నవీద్, సంజయ్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ దేశ స్వాతంత్ర్యం కోసం అతి పిన్న వయసులో చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, యువత వారి ఆదర్శాలను అనుసరించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పెండ్యాల సతీష్, రాజు, సూర్య, నరేష్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ హయాంలోనే వ్యవస్థలన్నీ నిర్వీర్యం..

### హసన్ పర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్

**స్పాట్ వాయిస్, హసన్ పర్తి :** పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ ఆరోపించారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని ప్రజలు వాళ్ల చేతిలో పెడితే ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చకుండా సొంత ఆస్తులు పెంచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కల్వకుంట్ల కుటుంబం చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ పార్టీ మిత్తి కడుతూ అభివృద్ధి సాధించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ నోటిఫికేషన్లు వేసి సక్రమంగా ఎగ్జామ్స్ నిర్వహించి 70 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్లా రాకేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి. నాగారం సర్పంచ్ లావణ్య సంతోష్, సీతానగరం సర్పంచ్ రమేష్ యాదవ్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిగుల్ల సురేష్, పెద్దమ్మ నరసింహ రాములు, వీసం సురేందర్ రెడ్డి, డైరెక్టర్లు గరిగే రాజు, పెద్దమ్మ జితేందర్, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

### ఫైనల్ పోరులో సత్తా చాటిన మేనేజ్మెంట్ టీమ్

**స్పాట్ వాయిస్, గణపురం:** ఉగాది, రంజాన్ పర్వదినాల సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడాకారుల కేరింతల మధ్య ముగిసింది. ఫైనల్ పోరులో సత్తా చాటిన మేనేజ్మెంట్ టీం ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేత జట్టుకు రూ. 10 వేల నగదు, షీల్డ్ అందజేశారు.ద్వితీయ స్థానంలో నిలిచిన నాగవీధి జట్టుకు మాజీ ఎంపీటీసీ షమా పాషా ట్రోఫీని, భోగిరి రమేష్ తన తండ్రి స్మారకార్థం రూ. 3 వేల నగదును అందజేశారు. క్రీడల పట్ల యువత ఆసక్తి కనబరచాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఈ సందర్భంగా అతిథులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం ..

### సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతకింది కుమారస్వామి

**స్పాట్ వాయిస్, నల్లబెల్లి :** భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్ ల ఆశయాలను సాధించడానికి యువతరం ముందుకు రావాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతకింది కుమారస్వామి అన్నారు. సోమవారం నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో భగత్ సింగ్చ, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ భారత దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ప్రకృతి వనరులన్నీ ప్రజలకు దక్కేందుకు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను సమానంగా పొందేందుకు నేటి యువతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి, నాయకులు మామిండ్ల చిన్న ఐలయ్య, మనుగొండ ప్రసాద్, బి.మల్లయ్య, కనకం, పొడేటి సాల్మన్, కోడూరు శ్రీనివాస్, కోడూరు సిద్ధూ, కొండి సదయ్య, పరికి ఆనందం, అల్లె రాజు, భాషబోయిన సమ్మయ్య, మర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్..



**స్పాట్ వాయిస్, హసన్ పర్తి :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు నేతృత్వంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న స్థానిక బీజేపీ నాయకులను సోమవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రజల హక్కు కోసం ప్రశ్నించడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మారం తిరుపతి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యామ్, నాయకులు మట్టెడ సుమన్, కుంబర్కర్ సాయి తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులపై కమిషనర్ కు వినతి

**స్పాట్ వాయిస్, హసన్ పర్తి :** హసన్ పర్తి పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం గ్రీవెన్స్ లో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ను కోరారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల అధ్యక్షుడు మారం తిరుపతి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లశ్యామ్, కుంబర్కర్ సాయి మాట్లాడుతూ హసన్ పర్తి 66, 56వ డివిజన్ల పరిధిలో సుమారు రూ.80 లక్షల విలువైన అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచారని, సంబంధిత కాంట్రాక్టర్‌కు కేటాయించినప్పటికీ, వర్క్ అగ్రిమెంట్ జరగక ఆలస్యం అవుతున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

## ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు..

**స్పాట్ వాయిస్, కాజీపేట :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ నాగరిగారి ప్రీతం జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లో సోమవారం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పత్తి కుమార్, డబ్బేట రమేష్, బందెల భద్రయ్య, హర్షం అశోక్, నత్తి కోర్నెల్, తపెట్ల రాజు, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నడికుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ ను విమర్శించడం సరికాదు..

**స్పాట్ వాయిస్, కాజీపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ ను ప్రతిపక్షాలు విమర్శించం సరికాదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాజీపేట మీడియా పాయింట్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ ను విమర్శించడం అంటే ఆకాశం వైపు ఉమ్మేసినట్టు భావించాల్సి వస్తుందన్నారు. బడ్జెట్ పూర్తిగా విద్య, వైద్యం, ఉపాధి, రైతు వ్యవసాయ అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, దీనిని బీఆర్ఎస్, బీజేపీ విమర్శించడం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ మెట్టుగుట్ట చైర్మన్ ప్రభాకర్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, నాయకులు గుర్రం జ్యోతి అమర్నాథ్, బైరి రజిని వేణు, 44వ డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, వస్కుల శంకర్, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, కుర్లా మోహన్, వాస్కుల శీను, శివ నాగరాజు, నరేష్, రాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



www.spotvoicenews.com

స్పాట్ వాయిస్

సోమవారం 23, మార్చి 2026



SPOT VOICE NEWS.COM SPOT VOICE NEWS.COM





# భద్రకాళికి లక్ష కరవీర పూలతో అర్చన

**కొనసాగుతున్న వసంత నవరాత్ర మహోత్సవాలు**

**స్పాట్ వాయిస్, కల్చరల్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం, విశేష జనహనామార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కరవీర (గులాబీరంగు గన్నేరు) పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించిన తరువాత భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కాగా, కార్యక్రమాలకు ఉభయదాతలుగా కుందూరు అనిల్ రెడ్డి-అనిత దంపతులు వ్యవహరించారు.

**50 కూల్ వాటర్ క్యాన్లు బహూకరణ**

భద్రకాళి దేవస్థానానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు వరంగల్ మార్వాడీ మిత్ర మండలి సభ్యులు అర్జున్, ఉత్తమ్, ముఖేష్, రమేష్, దినేష్, హితేష్, భరత్, వినయ్ కేతారాం, క్రైలేష్, సురేష్ లు 50 కూల్ వాటర్ క్యాన్లను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీతకు ధర్మకర్తలసమక్షంలో అందజేశారు.

**ఆలయ హుండీల లెక్కింపు**

ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం. వీరస్వామి ఆధ్వర్యంలో సోమవారం దేవాలయ హుండీ లెకింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఒరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, శ్రీముగా శ్రీనివాసరావు, శ్రీధర్రావు, ఎక్స్ అఫీషియో మెంబర్ పార్నంది నర్సింహా మూర్తి తోపాటు లక్ష్మీ వెంకటేశ్వర, శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## 25న పెన్షనర్లు నిరసన దినం పాటించండి

**కందుల సంజీవరెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి**

**స్పాట్ వాయిస్, హన్మకొండ :** భారత పార్లమెంట్ పెన్షనర్లకు వ్యతిరేకంగా వాలిడేషన్ ఆక్ట్ ను ఆమోదించి సంవత్సరం అయినందుకు నిరసనగా దేశంలోని పెన్షనర్లు అందరూ ఈనెల 25 న నిరసన దినం పాటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హనుమకొండ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుల సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుందూరు గోపాల్ రెడ్డి కోరారు. సోమవారం ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు హనుమకొండ రామ్ నగర్ లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పెద్ద ఎత్తున పెన్షనర్లతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 25న జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు నిర్వహించే నిరసన దినాన్ని విజయవంతం చేయడానికి చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.కుమారస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఎండీ ఖాజా నయీముద్దీన్, ఉపాధ్యక్షురాలు పగడాల సరళ, నారాయణరావు, విధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం హాజరయ్యారు.

## జాతీయోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

**ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి**



**స్పాట్ వాయిస్, హన్మకొండ :** భారత దేశ విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ నూనూగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికొయ్యలకు వేలా డిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి, యువతకు స్ఫూర్తిదాయకమని ఎంసీపీఐయూ హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హం సారెడ్డి అన్నారు. హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత జాతీయోద్యమ వీరుల వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ.. 79 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వాలు దేశంలోని పేదలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరిట విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం, ప్రశ్నించే తత్వం కొరవడుతున్నదని వాపోయారు. నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్య ,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్ -అమెరికా కొనసాగిస్తున్న యుద్ధోన్మాధ దాడులను ఖండించాలని, దేశంలో రోజురోజుకు పెట్రేగిపోతున్న కుల, మతోన్మాద పాసిజాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాదం తిరుపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, మాలోతు రాజేష్ నాయక్, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, మాటెడ మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

- **మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్**
- **ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం**

**స్పాట్ వాయిస్, నర్సంపేట టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు, నర్సంపేట పట్టణ పరిధిలోని 25వ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆత్మగౌరవానికి ఇందిరమ్మ చీరల పంపిణీ నిదర్శనమని, తెలంగాణలో ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం సంప్రదాయమని,అందుకే ప్రజా ప్రభుత్వం ఈ పంపిణీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం షురూ

- **వచ్చే నెల 6వ తేదీ వరకు ఇంటింటి సర్వే**
- **జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదనాచారి**

**స్పాట్ వాయిస్, రేగొండ :** కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదనాచారి రేగొండ మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ వో మాట్లాడుతూ ఈనెల 23 నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కుష్టి వ్యాధి నివారణ పై ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. స్పర్శలేని తెల్ల మచ్చలు, రాగి వర్ణం కల మచ్చలు ఉన్న వాళ్లను గుర్తించి వారికి తగిన చికిత్స అందిస్తామని తెలిపారు. ఐదు మచ్చల లోపు గలవారికి ఆరు నెలల చికిత్స ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉన్నవారికి 12 నెలల చికిత్స అందజేస్తామని, వ్యాధి గ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హిమబిందు, పీఎంవో మల్లయ్య, డీపీఎంవో ఈర్యానాయక్, సూపర్ వైజర్, డీపీవో చిరంజీవి, ఏఎన్ఎం యాదలక్ష్మి, ఆశా వర్కర్లు సుభద్ర, స్వప్న, హసీనా బేగం, కోమల, పవిత్ర, జరీనా పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపల్ సమస్యలు పరిష్కరించాలి..

- **బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పొలవేని మహేందర్**
- **మున్సిపల్ కమిషనర్ కు వినతి**



**స్పాట్ వాయిస్, భూపాలపల్లి టౌన్ :** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ భూపాలపల్లి పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి పొలవేని మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కొయ్యాడ ఉదయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ స్థానిక గణేష్ చౌక్ నుంచి శాంతినగర్ మీదుగా కాసీంపల్లి వరకు రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, కాలువలు శుభ్రం చేయించాలని అన్నారు. హరితహారంలో భాగంగా పెట్టిన మొక్కల రక్షణ కొరకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసి రోజు వాటికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సెగ్గంపల్లి రోడ్డు మధ్యలో వాటర్ పైప్ లైన్ లీకేజీ వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అదేవిధంగా రోడ్డు మధ్యలో గతంలో ఉన్న బోరు బావిని అసంపూర్తిగా పూడ్చడం వల్ల గుంతక ఏర్పడిందని దాన్ని పూర్తిగా పూడ్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులు సింగనవేణి చిరంజీవి, రాపాల రాకేష్, అంగోత్ తిరుపతి, జోరు రాజ్ కుమార్, ఆకుదారి మనోహర్, వంశీ, మల్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రీతంకు జ్ఞాపిక బహూకరణ

**స్పాట్ వాయిస్, హసన్ పర్తి :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని ప్రీతం నివాసంలో బర్త్ డే కేక్ కట్ చేసి, ప్రీతం ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో పత్తి కుమార్, అచ్యుత్ రమేష్ బాబు, దబ్బేట రమేష్, హర్షం అశోక్, నత్తి కోర్నెల్, బొడ్డు ప్రసాద్, విష్ణు, క్రాంతి,ఆరూరి సాంబయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

స్పాట్ వాయిస్

సోమవారం 23, మార్చి 2026

SPOT VOICE NEWS.COM SPOT VOICE NEWS.COM







# యువ స్ఫూర్తి.. సేవా నిరతి..

- రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అభిమానుల రక్తదానం
- కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన శ్రేణులు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ జెడ్పీటీసీ రమాదేవి నారాయణరెడ్డి

**స్పాట్ వాయిస్, శాయంపేట** : ప్రజల అవసరాలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం.. ఆపదలో ఉన్నవారికి భరోసా ఇవ్వడం.. విద్య, వైద్యం తదితర సామాజిక అవసరాలను తీర్చడం., మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేయడం, యువతలో సేవా నిరతిని ప్రోత్సహించడం., గ్రామం, మండలం, జిల్లా అభివృద్ధిలో యూత్ ను భాగస్వాములను చేయడమే ముఖ్య ఉద్దేశంగా హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన వంగాల నారాయణరెడ్డి 30 ఏళ్లుగా సామాజిక, రాజకీయ, ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకున్న అభిమానులు వీఎన్నార్ బర్త్ డే వేడుకలను సోమవారం శాయంపేటలోని ఎస్ వీకేకే ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు.

**మెగా రక్తదాన శిబిరం..**

సామాజిక సేవకుడు, కొప్పుల గ్రామ మాజీ కో ఆప్షన్ మెంబర్ వైనాల రాజేందర్ (రాజు), శాయంపేట ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో రక్తదానం చేశారు. మండల వ్యాపంగా ఉన్న వీఎన్ ఆర్ యువసేన నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి వంగాల నారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు, దైనంపల్లి సుమన్ మాట్లాడుతూ వంగాల నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా సేవేలక్ష్యంగా ఆయన అభిమానులు రక్తదానం చేసి సామాజిక సందేశం ఇచ్చారన్నారు. అత్యవసరం, ప్రమాదాలు చోటు చేసుకున్నపుడు రక్తం అవసరం చాలా ఉంటుందని భావించిన యువత వీఎన్ ఆర్ బర్త్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో రక్తదానం చేసి తమ బాధ్యతను చాటుకున్నారన్నారు. కాగా, బర్త్‌డేను సేవా కార్యక్రమంగా మార్చడం అభినందనీయమని పలువురు రాజు, సుమన్ తోపాటు అభిమానులను అభినందించారు. కార్యక్రమంలో కొప్పుల సర్పంచ్ మామిడి అశోక్, అప్పయ్యపల్లి సర్పంచ్ వినయ్, మాజీ సర్పంచ్ లు సంజీవ్, గడిపే విజయ్, పోతు రమణారెడ్డి, చిలుకల పైడి, మాజీ ఎంపీటీసీ బగ్గి రమేష్, గౌస్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, తోకల సమ్మిరెడ్డి, కొమ్ముల నాని, సంతోష్, బీఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, తుడుం వెంకటేష్, పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు, బేర్గు రాకేష్, శ్రీపతి అశోక్, బాపు శ్రీను, బుర్ర విజయ్, బత్తిని తిరుపతి, మస్కే భాస్కర్, సుమన్, కుక్కల గణేష్, ముజ్జిగిరి వేణు, కాట్రపల్లి ఉప సర్పంచ్ సంఘాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీఎన్నార్ బర్త్ డే..



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ జెడ్పీటీసీ

కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తన పుట్టిన రోజు శాయంపేట మాజీ జెడ్పీటీసీ వంగాల రమాదేవినారాయరెడ్డి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో శాయంపేట మండల ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి, రైతులు, సకల వృత్తుల వారు సంతోషంగా ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు చెప్పారు.



## సమస్యల పరిష్కారమే ప్రజాదివస్ లక్ష్యం

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**స్పాట్ వాయిస్, భూపాలపల్లి టౌన్** : ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే ప్రజాదివస్ లక్ష్యమని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 10 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



## భగత్ సింగ్ అమరత్వం యువతకు స్ఫూర్తి

### కేయూ పరిశోధక విద్యార్థి దొగ్గెల తిరుపతి

**స్పాట్ వాయిస్, రేగొండ** : భగత్ సింగ్ అమరత్వం, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి కావాలని కేయూ పరిశోధక విద్యార్థి దొగ్గెల తిరుపతి అన్నారు. సోమవారం మండల పరిధి భాగిర్తిపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ సంస్మరణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముగ్గురు వీరుల యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దొగ్గెల తిరుపతి హాజరై మాట్లాడుతూ... భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల దేశభక్తి, త్యాగాన్ని స్ఫూర్తి గా తీసుకొని నేటి విద్యార్థులు, యువత భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడాలని అన్నారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొండా శ్రీనివాస్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల త్యాగాలను నేటి వి ద్యార్థులు తెలుసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లెక్కల ఇంద్రసేన రెడ్డి, వేల్పుల రాజు, భాగ్యలక్ష్మి, కల్పన, ప్రతిభా భారతి, శివకుమార్. ఆఫీస్ సబాఆర్డినేట్ రఘు, మధ్యాన్న భోజనా నిర్వాహకురాలు లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి ..

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**స్పాట్ వాయిస్, నర్సంపేట టౌన్** : వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామిని సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సతీమణి దొంతి శాలిని రెడ్డి, కూతురు దొంతి అనన్యరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి వేద ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.

## ఐసీఏఐ కమిటీ కో ఆప్టెడ్ మెంబర్ గా రాజు



**స్పాట్ వాయిస్, వరంగల్** : చార్టర్డ్ అకౌంటెం ట్స్ ఆఫ్ ఇండియా కమిటీలో కో ఆప్టెడ్ సభ్యుడిగా వరంగల్ కు చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రాజు కొయ్యల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో వృత్తి నైపుణ్యం, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా అయిన ఈ బాధ్యత తనకు ఎంతో గౌరవాన్ని, బాధ్యతను పెంచిందని, ఈ అవకాశాన్ని కల్పించిన ఐసీఏఐ గౌరవ అధ్యక్షుడు సీఏ ప్రసన్న కుమార్ కు, అలాగే తన పేరును సూచించిన సీఏ ముప్పాల శ్రీధర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. ఇది కేవలం పదవి మాత్రమే కాదని, చార్టర్డ్ అకౌంటెంట్స్ వృత్తికి అర్థవంతమైన సేవ చేయడానికి ఒక గొప్ప అవకాశమని ఆయన పేర్కొన్నారు. నిబద్ధత, నైతిక విలువలతో వృత్తి అభివృద్ధికి తోడ్పడడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐసీఏఐ మెంబర్స్ ప్రాక్టీస్ కమిటీ ద్వారా ప్రాక్టీసింగ్ చార్టర్డ్ అకౌంటెం ట్స్‌కు సంబంధించి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించబడతాయన్నారు. కాగా, సీఏ రాజు కొయ్యలను స్నేహితులు, బంధువులు, తోటి సీఏలు పలువురు అభినందించారు.

# మారిన రైతు భరోసా గైడ్ లైన్స్..

## రైతులందరికీ ఎకరానికి డబ్బులు జమ

**స్పాట్ వాయిస్, బ్యూరో:** రైతు భరోసా నిధుల విడుదల సోమవారం మొదలైంది. తొలి విడతలో ఎకరం వరకు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమైంది. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయగా.. బ్యాంకులకు సెలవు కావడంతో సోమవారం ఉదయం నుంచే రైతుల అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి. 68.90 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుండగా.. 57.45 లక్షల ఎకరాలకు సాయం అందనుంది. సోమవారం ఒక్క ఎకరానికి రూ.3,446.94 కోట్ల నిధులు రైతులకు అందాయి. మరో 45 రోజుల్లో రెండు, మూడు విడతల్లో మిగతా నిధులు వేయనున్నట్లు రేవంత్ రెడ్డి ఆదివారం జరిగిన సభలో ప్రకటించారు.

### మారిన రూల్స్..

ఈ సారి రైతు భరోసా నిధుల విడుదలలో రూల్స్‌ను ప్రభుత్వం మార్చింది. గతంలో తొలి రోజు ఎకరం పొలం ఉన్నవారి నుంచి మొదలుపెట్టి విడతల వారీగా అందరికీ నిధులు విడుదల చేసేవారు. కానీ ఈ సారి ఎంత పొలం ఉన్నవారికైనా తొలి విడతలో ఎకరం పొలానికి రూ.6 వేలు పడతాయి. ఇక రెండో విడతలో మూడు ఎకరాలకు, మూడో విడతలో మిగిలిన భూమికి డబ్బులు వేయను న్నారు. గతానికి భిన్నంగా ఈ సారి ఎకరం కంటే భూమి ఉన్న రైతులకు కూడా తొలి విడతలో ఎకరం భూమికి




రూ.6 వేలు ఇస్తున్నారు. దీని వల్ల రైతు భరోసా సొమ్ముల కోసం నెలపాటు వెయిట్ చేయాల్సిన అవసరం లేకుండా తొలి విడతలోనే సొమ్ము జమ అవుతున్నాయి. ఇక కొత్త పాసు పుస్తకాలు పొందిన 6 వేల మంది రైతలుకు కూడా నగదు జమ చేస్తున్నారు.



















# చిట్కుల్‌లో ఆధ్యాత్మిక సంబురం



**నీలం మధు ఆధ్వర్యంలో వైభవంగా సీతా రామచంద్రుడి ఊరేగింపు..**

**కేరళ మేళం, కథాకళి, శివ నృత్యాలు, ఆంజ నేయుడి వేషధారణతో ఆకట్టుకున్న ఊరేగింపు**

**మహిళలతో కలిసి శ్రీరాముని గీతాలకు కోలాటం ఆడిన నీలం దంపతులు..**

**స్పాట్ వాయిస్, పటాన్ చెరు:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వ ర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు మూడో రోజు సోమవారం అత్యంత వైభవంగా కొనసాగాయి. సోమవారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోపూజ, మూలమంత్ర అనుష్ఠానములు, పురుష సూక్త హవన ములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నీలం మధు దంపతులు స్వయంగా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, లోక కల్యాణం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం సాయంత్రం జీటీన్ కాలనీ నుంచి ఐలమ్మ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా



సాగిన విగ్రహాల ఊరేగింపు కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జై శ్రీ రామ్ నినాదాలతో పుర వీధులు భక్తిభావంతో పులకించిపోయాయి. కేరళ కళా కారుల విన్యాసాలు , శివ తాండవ నృత్యాలు, ఆంజనే యుడి వేషధారణ ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి విగ్రహాల ఊరేగింపులో కేరళ నుంచి ప్రత్యేకంగా రప్పించిన కళాకారుల చెండ మేళం గ్రామం అంతటా ప్రతిధ్వనించాయి. పురాణ గాథలను కళ్లకు కట్టేలా ప్రదర్శించిన కథాకళి నృత్యం, వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి, శివ తాండవ నృత్యాలు ఊరేగింపుకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకుని వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీ రామ భక్తి గీతాలకు నీలం మధు దంపతులు మహిళలతో కలిసి కోలాటం ఆడుతూ భక్తి పర్యవశ్యంలో మునిగిపో యారు. ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ గా జరిగిన ఈ ఊరేగింపు వేడుకలను గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








## భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

### పీడీఎస్ యూ జిల్లా కార్యవర్గం

**స్పాట్ వాయిస్, హన్మకొండ:** హన్మకొండ కిషన్ పురలోని షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి పీడీఎస్ యూ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వంశీకృష్ణ, రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్ రాజ్ గురు శుఖ్ దేవ్ త్యాగం మరువలేనిదన్నారు. దేశ స్వతంత్రం కోసం అమరవీరుల చూపిన దారిలోనే దేశ ప్రజలందరూ నడవాలని పిలుపునిచ్చారు. బీజేపీ నయా ఫాసిస్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రజలను మతాలుగా విడగొడుతూ దేశ సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని మండిపడ్డారు. కార్పొరేట్లకు ఈ దేశ సంపదను దోచిపెడుతుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాకేష్, గణేష్ జస్వంత్, లోకేష్, సర్వేందర్ సింగ్, అన్వేష్, జిగ్నేష్, ఉమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం




**స్పాట్ వాయిస్, భూపాలపల్లి:** అరైవ్–అలైవ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో మంగళవారం భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించనున్నారు. హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ప్రారంభం కానుంది. జిల్లాలోని ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లు అందరూ ఈ శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.



## వేణు ఊడుగులను సన్మానించిన ఉప్పరపల్లి గ్రామస్తులు

**స్పాట్ వాయిస్, హన్మకొండ:** రాజు వెడ్స్ రాంబాయి మూవీతో తెలంగాణ ఉత్తమ సినిమా గద్దర్ అవార్డ్ ను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.. ఉప్పరపల్లి సర్పంచ్ చిలపాక మొగిలి, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్, ఊడుగుల శ్రీనివాస్ తో పాటు గ్రామ ప్రజలు వేణు ఊడుగులను హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామస్థాయి నుంచి కష్టపడి ఈ స్థాయికి ఎదిగిన వేణు ఊడుగుల పలువురికి ఆదర్శమన్నారు. గ్రామ యువకులను సినీ రంగంలో ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రొడ్యూసర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ... గ్రామానికి నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని, సినీ రంగంలోకి రావాలనుకునే వారికి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని చెప్పారు. గ్రామ ప్రజలతో త్వరలోనే సినిమా తీస్తానని చెప్పారు. కార్యక్రమంలో చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎండీ. భాషమియా, కుక్కల కుమార్, చించెట్టి క్రాంతి, అందే శంకర్, మేరుగు కుమారస్వామి, ఊడుగుల రిషిత్, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులకు భయపడేది లేదు..

- కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఆగం చేస్తోంది..
- వైఫల్యాలను ఎండగడితే అణిచివేతలా..?
- ఫైర్ అయిన బీజేపీ నేత రావు పద్మారెడ్డి
- నిర్బంధాలను ఛేదించి అసెంబ్లీని ముట్టడించిన బీజేపీ నాయకులు



**స్పాట్ వాయిస్, బ్యూరో:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. హన్మకొండ జిల్లా నుంచి వెళ్లిన బీజేపీ శ్రేణులు పోలీసుల ఆంక్షలు, నిర్బంధాలను ఛేదించుకుని అసెంబ్లీ గేట్ వరకు చేరుకొని నిరసన గళాన్ని వినిపించారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు, పశ్చిమ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, జిల్లా నేత తోపుచర్ల మధుసూదన్ రావు అసెంబ్లీ ప్రధాన ద్వారం వరకు చేరుకున్నారు. అక్కడ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ నేడు కమీషన్ల కోసం కక్కుర్తి పడుతూ తెలంగాణను భ్రష్టు పట్టిస్తోందన్నారు. అవినీతి, అరాచకమే ధ్యేయంగా సాగుతున్న ఈ పాలనలో సామాన్యుడి బతుకు ప్రశ్నార్థకమైందని ఫైర్ అయ్యారు. పేదల ఉసురు పోసుకుంటున్న ఈ సర్కార్ మెడలు వంచే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, ఎన్ని అరెస్టులు చేసినా భయపడే ప్రసక్తే లేదన్నారు.

**6 గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ విఫలం**

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని హన్మకొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆదేశాల మేరకు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి




నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బైరి శ్రవణ్, జనరల్ సెక్రటరీ సంద్ర మధు , కందగట్ల సత్యనారాయణ, సెక్రటరీ సోంటిరెడ్డి అరణ్య రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మురళి, పిట్టల రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా..?

- సమస్యలపై నిరసన వ్యక్తం చేసే హక్కు లేదా..
- అణిచివేతలకు భయపడేది లేదు..
- ప్రజల కోసం బీజేపీ పోరాటం చేస్తూనే ఉంటుంది..
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**స్పాట్ వాయిస్, వరంగల్:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ నేతృత్వంలోని అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండ గా వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ ను నాంపల్లి పోలీసులు అసెంబ్లీ ముందు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మా ట్లాడుతూ.. ప్రజల కోసం పోరాడుతున్న బీజేపీ నాయకులను కాంగ్రెస్ అణచివేయాలని చూస్తోందన్నారు. “కాం గ్రెస్కు ఎందు కు ఇంత భయమని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేకుండా కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తోందని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రజాస్వా మ్య పాలన నడుస్తోందా..? లేక పోలీస్ బలగాలతో పాలిస్తున్నారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాం తియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతల ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ఆరు గ్యా రెంటీలు అమలు చేయకుండా, ప్రశ్నించే వారిని అ డ్డుకోవడం దారుణమన్నారు. ప్రజల కోసం బీజేపీ పోరా టం కొనసాగుతుందని గంట రవికుమార్ స్పష్టం చేశారు.

# ఆలస్యాన్ని సహించేది లేదు

- సరస్వతి అంత్యపుష్కరాల ఏర్పాట్లు వేగంగా సాగాలి
- ఏప్రిల్ 30వ తేదీలోపు ఆర్చ్ పనులు పూర్తి కావాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

**స్పాట్ వాయిస్, భూపాలపల్లి:** కాళేశ్వరంలో మే21 నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లల్లో అలసత్వం వహించొద్దని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సరస్వతి అంత్యపుష్కరాల పనులపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఎప్పటి వరకు పనులు పూర్తి చేస్తారో డెడ్‌లైన్ ఇచ్చారని, ఆ మేరకు జాప్యం లేకుండా కచ్చితంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా మహాదేవపూర్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇచ్చిన టైమ్‌లైన్ ప్రకారం పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని గుర్తించిన పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , కాటారం డీఎస్పీ సూర్య నారాయణ, వైద్య, ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్తు, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**స్పాట్ వాయిస్, క్రైం:** రాజీతో సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ నెల28వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడే కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ పడేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఎవరైనా తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు పోలీస్ అధికారులకు సంప్రదించాలన్నారు.

Printed, Published & Owned by PALLEBOINA NAGARAJU, Printed at NEW THINK PUBLICATIONS, H.No: 2-9-355/1, Sneha Nagar, NGO's Colony, Road No.19, Hanamkonda, Pin : 506001, Telangana State. email: spotvoicenews@gmail.com, Office No : 7097272172 * RNI NO.TELTEL/2014/62703